


పటేదార్ భవన్‌లో ముదిరాజ్‌ల సమావేశంలో మాట్లాడుతున్న మాధవరం కృష్ణారావు. పాల్గొన్న ముదిరాజ్‌లు



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కుమారుడు సందీప్‌రావు


కూకట్‌పల్లి గ్రామంలో జరిగిన సభలో మాట్లాడుతూ..

అభివృద్ధికే పట్టం కట్టండి... కారు గుర్తుకే ఓటేయండి

కూకట్‌పల్లి బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు



ఫతేనగర్ డివిజన్‌లో ప్రజా ఆశీర్వాద ర్యాలీలో కారు గుర్తు చూపిస్తున్న మాధవరం కృష్ణారావు


ర్యాలీలో భారీగా పాల్గొన్న గులాబీ శ్రేణులు, అభిమానులు

కూకట్‌పల్లి: డివిజన్ పరిధిలోని మైత్రీనగర్, ఏవీబీ పురం, దయార్‌గూడలోని కాలనీల అసోసియేషన్ సభ్యులతో సోమవారం కూకట్‌పల్లి బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని దాదాపు రూ.9వేల కోట్లతో అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. అంతే కాకుండా తన సొంత ఊరైన కూకట్‌పల్లిలోని దేవాలయాలు, మసీదులు, చర్చిలు వంటివి కులమతాలకు అతీతంగా వాటిని అభివృద్ధి చేశామన్నారు.

◆ అదే విధంగా మంచినీటి కొరత లేకుండా రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలకు లోటు లేకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నామని అన్నారు. సంక్షేమ పథకాలు కూడా ప్రతి ఇంటికి వెళ్తున్నాయని అందులో భాగంగా కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ వంటి పథకాలతో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. ఎన్నో ఏళ్లుగా పాలించిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేసిందేమీ లేదన్నారు.

◆ కేవలం కులాలు, మతాలు అడ్డుపెట్టుకొని పారాచూట్ నాయకులను దింపి పోటీకి పెడుతున్నాయని అన్నారు. ప్రజలు దీనిని గమనించి అభివృద్ధికే మళ్లీ పట్టం కట్టాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తేనే తెలంగాణ రాష్ట్రం ముందుకు వెళ్తోందని తెలిపారు. పదేళ్ల కాలంలో శాంతి భద్రతలు విషయంలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందని అన్నారు.

◆ అదే విధంగా మూసాపేటలోని పటేదార్ భవన్‌లో జరిగిన ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో ముదిరాజ్‌లు మాధవరం కృష్ణారావుకు ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు.

కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోవద్దు..

◆ ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్‌తో కలిసి సోమవారం మాధవరం కృష్ణారావు ప్రజా ఆశీర్వాద ర్యాలీలో పాల్గొన్నారు. పాదయాత్రలో మహిళలు అడుగడుగునా మంగళ హారతులతో కృష్ణారావుకు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒకప్పుడు ఫతేనగర్‌లో మంచినీరు లేక, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేదన్నారు. వర్షం వస్తే రోడ్లు బురదమయంగా మారేవని పేర్కొన్నారు. నేడు ఆ పరిస్థితి లేదని తెలిపారు. రూ.400 కోట్లతో ఎస్‌టీపీ ప్లాంట్ నిర్మాణంతో సమస్యను పరిష్కరించామన్నారు.


ఇంటింటి ప్రచారంలో కృష్ణారావు సతీమణి లక్ష్మీబాయి, మనవరాలు ఐరా

నేడు దివ్యాంగులకు ఎన్నికలపై అవగాహన

కూకట్‌పల్లి: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 9గంటలకు కూకట్‌పల్లి జంట సర్కిల్ పరిధిలో దివ్యాంగులకు ఎన్నికల అవగాహన కల్పించనున్నట్లు మల్కాజ్‌గిరి జిల్లా డీఆర్‌డీఏ ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థ వారు ముఖ్యఅతిథులుగా పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి దివ్యాంగులు హాజరై ప్రభుత్వ అధికారులకు సమస్యలు విన్నవించుకోవాలని తెలిపారని జంట సర్కిల్ అధ్యక్షులు వేల్పుగొండ వెంకటస్వామి ఓ ప్రకటనలో తెలిపారు.

ముమ్మారెడ్డి ప్రేమకుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీకాలనీ 4వ ఫేజులోని పలు ఆలయాల్లో సోమవారం కూకట్‌పల్లి జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ పూజలు చేశారు. అనంతరం జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు ఆయనకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. కేపీహెచ్‌బీకాలనీ, 4వ ఫేజు, ఎల్ఐజీ పార్కు, 15వ ఫేజు, ఆర్టీఓ కార్యాలయం మీదుగా 7వ ఫేజ్ బాస్కెట్ బాల్ గ్రౌండ్ వరకు పాదయాత్రను కొనసాగించారు. ఇంటింటికీ వెళ్లి గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్. సూర్యప్రకాష్‌రావు, ప్రీతంరెడ్డి, శ్రీకర్‌రావు, గంధం రాజు, షాజహాన్, కొల్లా శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మారెడ్డి ప్రేమకుమార్ సతీమణి ఎన్నికల ప్రచారం....

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేటలోని యాదవబస్తీలో ముమ్మారెడ్డి ప్రేమకుమార్ సతీమణి విజయలక్ష్మి సోమవారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి జనసేన, బీజేపీ సిద్ధాంతాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. మీ అమూల్యమైన ఓటును గాజుగ్లాసు గుర్తు మీద వేసి ముమ్మారెడ్డి ప్రేమకుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్ల మనోహర్, తూము శైలేష్, సాయి, డకయ్య, రవిగౌడ్, అభిషేక్, పద్మజ, తేజశ్రీ, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా సీపీఐ ప్రచారం


కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న సీపీఐ నాయకుల ప్రచారం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గ సీపీఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్‌ను గెలిపించాలని సోమవారం సీపీఐ నాయకులు ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బాలానగర్ డివిజన్ ఎన్‌టీఆర్ నగర్‌లో సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేసి బండి రమేష్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, రాజు, సీపీఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

26న కార్తీక వనభోజన మహోత్సవం


వన భోజన మహోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జీఆర్ఏటీ నాయకులు

కూకట్‌పల్లి: ఎస్ఎంఆర్ వినయ్ ఫౌంటైన్ హెడ్ గేటెడ్ కమ్యూనిటీలో చెమికెల చంద్రమౌళిరెడ్డి ఆధ్వర్యంలో గ్రేటర్ రాయలసీమ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (జీఆర్ఏటీ) ఆధ్వర్యంలో ఈనెల 26న కార్తీక వన భోజన మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. అనంతరం జన సమీకరణ గురించి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐపీఎస్ అధికారి, రిటైర్డ్ ఐజీ ఎ.హనుమంత రెడ్డి, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాఘవ, సభ్యులు ఎస్‌వీ సుబ్రహ్మణ్యంరెడ్డి, యక్కంటి వెంకటరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కె.మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ వన భోజన కార్యక్రమంలో గ్రేటర్ రాయలసీమ వాసులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

భూములపై హక్కులు కల్పించండి


కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బొమ్మరాసిపేట రైతులు

సాక్షి, మేడ్చల్ జిల్లా: శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట గ్రామంలోని సర్వే నంబర్లు 323 నుంచి 407 పరిధిలో ఉన్న 1065 భూములపై ఎటువంటి సర్వేగానీ, లావాదేవీలు జరగడానికి వీలు లేదని హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను రెవెన్యూ యంత్రాంగం పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.గౌతమ్‌కు బొమ్మరాసిపేట ఫార్మర్స్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి ఎస్.ఎ.వి సత్యనారాయణ రాజు, వైస్ ప్రెసిడెంట్ వి.రామచంద్రారావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు కె.వి.రమణారెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ పి.గౌతమ్‌కు వారు వినతి పత్రం అందజేశారు.

◆ ఇదే విషయాన్ని గతంలో పలువురు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బొమ్మరాసిపేట గ్రామ సర్వే నంబర్లు 323 నుంచి 407 పరిధిలో ఉన్న 1065 ఎకరాల భూమిని సంబంధిత రైతులు 45 ఏళ్ల కిందట కొనుగోలు చేసి, సాగు చేసుకుంటున్నారని వారు పేర్కొన్నారు. ఈ భూముల దస్తావేజులు, పాసు పుస్తకాలను కూడా రైతులు కలిగి ఉన్నారని తెలిపారు. ఇందులో కొంత మంది రైతులకు రైతు బంధు పథకం కింద పంట సాగు సాయం కూడా అందుతున్నారు.

◆ ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత నుంచి రెండున్నర ఏళ్లుగా రైతులు ఈ భూములకు సంబంధించిన సమస్యను ఎదుర్కొంటున్నారన్నారు. రెవెన్యూ అధికారులు రైతులు కొనుగోలు చేసిన మొత్తం భూములను ధరణి పోర్టల్లో ప్రోహిబిట్ లిస్టులో పెట్టడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. అప్పటి నుంచి రైతులు భూ సమస్య పరిష్కారం కోసం రెవెన్యూ అధికారులు, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు.

◆ తమ భూములను ధరణి నిషేధిత జాబితా నుంచి తొలగించి, క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ తదితర లావాదేవీలు నిర్వహించుకోవడానికి అవకాశం కల్పించాలని వారు కలెక్టర్‌ను కోరారు. హైకోర్టు జారీ చేసిన ఆదేశాలకు విరుద్ధంగా కొందరు అధికారులు వ్యవహరించిన తీరుపై కోర్టుకు వెళ్లడానికి రైతులు సిద్ధంగా ఉన్నట్లు బొమ్మరాసిపేట ఫార్మర్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు సత్యనారాయణరాజు, వి.రామచంద్రారావు, రమణారెడ్డి తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట అందోళన నిర్వహించిన రైతులు రెవెన్యూ శాఖ తీరుపై నిరసన తెలిపారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని భవ్యాస్ తులసివనం, నవోదయ కాలనీ, శంషీగూడ ప్రాంతాల్లో సోమవారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.

తులసివనం గేటెడ్ కమ్యూనిటీలో..

కూకట్‌పల్లి: తులసివనం గేటెడ్ కమ్యూనిటీలో సోమవారం జరిగిన సమావేశంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసివనం సమస్యల్ని జగదీష్‌గౌడ్ దృష్టికి తీసుకురాగా ఆయన గెలిచిన అనంతరం సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యాకల్పన, శిరీష సత్తూర్, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

ఎల్లమ్మబండలో ర్యాలీ

భాగ్యనగర్‌కాలనీ: శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ సోమవారం ఎల్లమ్మబండలోని పలు ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. శివమ్మ కాలనీ, కమలమ్మ కాలనీ, దత్తాత్రేయ కాలనీ, జన్మభూమి కాలనీ, జయశంకర్ కాలనీ తదితర ప్రాంతాల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.


కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న జగదీశ్వర్ గౌడ్ తదితరులు

అవయవ దానం.. నలుగురికి జీవితం

గచ్చిబౌలి: తాను చనిపోతూ నలుగురి ప్రాణాలు నిలిపాడు. సాక్షి దిన పత్రికలో ఏడీవీటి విభాగంలో 16 ఏళ్లుగా సీనియర్ ఆఫీసర్‌గా శేరిలింగంపల్లి జోన్‌లో పని చేస్తున్న శ్రీపతి శ్రీనివాస్‌కు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబ సభ్యులు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. శ్రీనివాస్ బ్రెయిన్ డెడ్‌గా డాక్టర్లు ధృవీకరించారు. సోమవారం తుది శ్వాస విడిచారు. శ్రీనివాస్ అవయవాలు దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. కిమ్స్ ఆస్పత్రిలో గుండె, లివర్, రెండు కిడ్నీలు దానం చేశారు. సేకరించిన అవయవాలతో నలుగురికి ప్రాణం పోసే వీలుందని కిమ్స్ వైద్యులు తెలిపారు. శ్రీనివాస్ మృతదేహాన్ని మియాపూర్ లోని నివాసానికి తరలించారు. సాక్షి డైరెక్టర్ కేఆర్‌పీ రెడ్డి, శేరిలింగంపల్లి బీజేపీ అభ్యర్థి ఎం.రవి కుమార్ యాదవ్, విజేత సూపర్ మార్కెట్స్ చైర్మెన్ జగన్‌మోహన్ రావు, సాక్షి ఏడీవీటీ సీనియర్ మేనేజర్ వెంకటేష్, శేరిలింగంపలి ఆర్సీ ఇంచారజ్ మాధవరెడ్డి, సాక్షి ఉద్యోగులు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని జీలకుంట గ్రామంలో అంత్యక్రియలు పూర్తి చేశారు.

ఇంటి వద్దకే పోలింగ్ బూత్

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో హోం ఓటింగ్ ప్రారంభమైంది. 80 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు ఇంటి వద్దనే ఓటు వేసే వెసులుబాటు కల్పించారు. నియోజకవర్గంలో 80 ఏళ్లకు పైబడిన వారు 344, వికలాంగులు 32 మంది మొత్తం 376 మంది ఉన్నారు. హోం ఓటింగ్ కోసం 12 బృందాలు ఏర్పాటు చేసినట్లు శేరిలింగంపల్లి రిటర్నింగ్ ఆఫీసర్ బి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు .ఓటు వేసేందుకు సమ్మతి తెలిపిన వారికి మాత్రమే సౌకర్యం కల్పిస్తామని, హోం ఓటింగ్‌ను పోస్టల్ బ్యాలెట్ ద్వారా సేకరిస్తామని ఆయన పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు హోమ్ ఓటింగ్ ముగుస్తుందని, ఓటింగ్ ప్రక్రియను వీడియోలో చిత్రీకరిస్తామని తెలిపారు. ఐదుగురు సభ్యులు గల బృందంలో ప్రిసైడింగ్ ఆఫీసర్, మైక్రో అబ్జర్వర్, పోలీసు ఆఫీసర్ ఉంటారని తెలిపారు.

65 కేజీల గంజాయి సీజ్..

హఫీజ్‌పేట్ : శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో లింగంపల్లి దూబే కాలనీ వద్ద ఓ వ్యక్తి నుంచి 65 కేజీల గంజాయి పట్టుకున్నామని శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర అహ్మద్‌నగర్‌కు చెందిన సురజ్ నవరత్న (23)ఒరిస్సా రాష్ట్రం మల్కాన్‌గిరి నుంచి ముంబాయికి వెళ్ళే కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి తరలిస్తున్నాడు. ఈ క్రమంలో లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో దిగి పరిసర ప్రాంతాలలో విక్రయించడానికి తరలిస్తున్న నేపథ్యంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్, పోలీస్ సిబ్బంది గమనించారు. పెద్ద బస్తాలతో నిల్చుని ఉండడంతో అనుమానం వచ్చి తనిఖీ చేయగా 65 కేజీల గంజాయి ప్యాకెట్లు కనబడ్డాయి. అతనిని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసుకున్నారు. ఇప్పటి వరకు శేరిలింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 198 కేజీల గంజాయి సీజ్ చేశామన్నారు. సమావేశంలో సీఐ లక్ష్మణ్‌గౌడ్, ఎస్సైలు వీరబాబు, శ్రీనివాస్ ఉన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఉంటే డయల్ 100కు ఇవ్వాలని కోరారు.

కాంగ్రెస్‌లోకి 100 మంది మహిళలు


కూకట్‌పల్లి నియోజకవర్గం కూకట్‌పల్లి డివిజన్‌కు చెందిన కృష్ణవేణి బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. ఆమెకు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమెతో పాటు మరో 100 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ సత్యం శ్రీరంగం, డివిజన్ అధ్యక్షుడు మేకల రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. – కూకట్‌పల్లి

చిన్నారి ఊపిరితిత్తుల సమస్యకు ఆపరేషన్

● రెండు కళ్లు కోల్పోయిన వైనం ● ఆస్పత్రిలో చిన్నారి బంధువుల ఆందోళన..

కూకట్‌పల్లి: ఓ చిన్నారికి ఊపిరితిత్తుల సమస్యతో ఆస్పత్రిలో చేరగా రెండు కళ్లు చూపు పోయిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మూసాపేట జనతానగర్‌కు చెందిన కృష్ణ, కల్పన దంపతులకు పల్లవి (5) చిన్నారికి ఊపిరితిత్తుల సమస్య ఉంది. అక్టోబర్ 30వ తేదీన కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద ఉన్న అమోర్ ఆస్పత్రిలో చిన్నారికి ఊపిరితిత్తుల సర్జరీ చేశారు. అయితే చిన్నారికి కంటి చూపుపోయింది. రెండు రోజుల తరువాత చిన్నారి బంధువులకు విషయం తెలిసి ఆస్పత్రి వారిని అడగ్గా తమకు సంబంధం లేదన్నారు. ఊపిరితిత్తుల సమస్య తీరిందని నవంబర్ 15వ తేదీన డిశ్చార్జి చేస్తుండటంతో బంధువులు ఆందోళనకు దిగారు. యాజమాన్యం ఒప్పుకోకపోవడం వల్ల సోమవారం సాయంత్రం స్థానిక బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ధర్నాకు దిగడంతో యాజమాన్యం దిగి వచ్చి సుమారు 6నెలల తరువాత పాపకు కంటి చూపు వస్తుందని తెలిపారు. అప్పటి వరకు చికిత్స బాధ్యత యాజమాన్యం తీసుకుంటుందని ఒప్పుకోవడంతో గొడవ సద్దుమణిగింది.

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా..

భాగ్యనగర్‌కాలనీ: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తోడ్పడే విధంగా బీఆర్‌యస్ మ్యానిఫెస్టో ఉందని పార్టీ అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదర్‌నగర్ డివిజన్‌లోని శ్రీ దుర్గా మైసమ్మ ఆలయంలో సోమవారం పూజల అనంతరం కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావుతో కలిసి ప్రచారం చేశారు. హైదర్‌నగర్ డివిజన్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం హైదర్‌నగర్, రాంనరేష్ నగర్, నందమూరి నగర్, జయభారత్‌నగర్, నిజాంపేట్ రోడ్డు, సెవెన్ హిల్స్, అల్లాపూర్ సొసైటీ కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

హ్యాట్రిక్ విజయం అందించండి

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని అపార్టుమెంట్స్, విజయ్‌నగర్ కాలనీలో బీఆర్‌యస్ పార్టీ అభ్యర్థి గాంధీ సతీమణి శ్యామలదేవి, తనయుడు పృథ్వీ, కోడలు భార్గవి, తనయ ప్రణీతలు ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి కరపత్రం అందజేసి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, నాయకులు సంజీవరెడ్డి, గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, నాయినేని చంద్రకాంత్‌రావు తదితరులుపాల్గొన్నారు.


హైదర్‌నగర్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న గాంధీ

బీజేపీ గెలుపు ఖాయం

వివేకానందనగర్ రోడ్ షోలో పార్టీ అభ్యర్థి రవికుమార్ యాదవ్

కూకట్‌పల్లి: శేరిలింగంపల్లి బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ సోమవారం వివేకానందనగర్ కమాన్ నుంచి భారీ రోడ్ షో నిర్వహించారు. వేలాది మంది కార్యకర్తలు, యువకులతో మొదలైన ఈ రోడ్ షో వివేకానందనగర్ కాలనీ, ఆల్విన్‌కాలనీ, జలకన్య హోటల్, పాపిరెడ్డి నగర్, రిక్షాపుల్లర్స్ కాలనీ, వెంకటేశ్వరనగర్, రామకృష్ణ నగర్, మాధవరం కాలనీ మీదుగా సాగింది. అడుగడుగునా మంగళ హారతులతో రవికుమార్ యాదవ్‌కి నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా భిక్షపతి యాదవ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో బీజేపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా, ఓబీసీ మోర్చా, యువ మోర్చా నాయకులు పాల్గొన్నారు.



చందానగర్‌లో ఇంటింటి ప్రచారం

హఫీజ్‌పేట్ : చందానగర్ డివిజన్ పరిధిలోని గౌతమీనగర్, చందానగర్‌లలో బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ సోమవారం నాయకులు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రచారం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

కంప్లయన్స్ సిస్టమ్స్ పోర్టల్‌లో స్థానిక భాష

బాలానగర్: ప్రాంతీయ భాషల్లో ఫుడ్ అండ్ సేఫ్టీ కంప్లయన్స్ సిస్టమ్స్ పోర్టల్‌ను ప్రారంభించినట్లుగా హైదరాబాద్ ప్రాంతీయ ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారి బాలు నాయక్ తెలిపారు. ఆహార వ్యాపారం కోసం వినియోగదారులు ఇక నుంచి తెలుగులో సమాచారం అందుబాటులో ఉంటుందని తెలిపారు. దేశవ్యాప్తంగా స్థానిక భాషల్లో సమాచారం ఉంటుందని తెలిపారు. సురక్షితమైన, అనుకూలమైన ఆహార పర్యావరణ వ్యవస్థను ముందుకు తీసుకొని వెళ్లేందుకు ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు.

మాధవరం కృష్ణారావుకు రాజస్తాన్ మిత్రమండలి మద్దతు


రాజస్తాన్ మిత్ర మండలి సమావేశంలో పాల్గొన్న రాజస్తానీ వాసులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: కూకట్‌పల్లి బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావుకు రాజస్తాన్ మిత్ర మండలి మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజస్తాన్ మిత్ర మండలి కటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతు ప్రకటించి మాధవరం కృష్ణారావును వారి సంప్రదాయంలో ఘనంగా సన్మానించారు.

◆ ఈ సందర్భంగా మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తనకు మద్దతు ప్రకటించిన రాజాస్తాన్ మిత్ర మండలి సభ్యులకు పేరు పేరున దన్యావాదాలు తెలిపారు. ఈనెల 30వ తేదీన వ్యాపారాలు మూసివేసి పోలింగ్ స్టేషన్‌కు వచ్చి కారు గుర్తుకు ఓటు వేసి బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఎమ్మెల్యేకు హ్యాట్రిక్ ఇస్తాం...

కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేకు హ్యాట్రిక్ ఇస్తామని రాజస్తాన్ మిత్ర మండలి సభ్యులు మదన్ సింగ్ షేకవత్, సంజయ్ జయం, ప్రవీణ్ లోడా తెలిపారు. డివిజన్‌లో 3,800కు పైగా ఉన్న తమ మిత్ర మండలి కుటుంబ సభ్యులు ఓటు వేసేలా బాధ్యత తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో దామోదర్ వర్మ, పన్నాలాల్ బాటి, దేవారాం నేమిచెర్రీ బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌గౌడ్, కర్రె జంగయ్య, ఏనుగుల తిరుపతి, మన్నే ఉదయ్‌యాదవ్, సయ్యద్ ఏజాజ్, ఇర్ఫాన్, మేకల హరినాథ్, మల్లేష్‌యాదవ్, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కుటుంబీకుల ప్రచారం





ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో మాధవరం కృష్ణారావు గెలుపు కోసం ఆయన కటుంబ సభ్యులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. సోమవారం మాధవరం లక్ష్మీబాయి, కూతురు శ్రీలత, కోడలు మాధవరం అమూల్య, అక్క రమాదేవి, మనువరాలు, కూకట్‌పల్లి మహిళా అధ్యక్షురాలు అనితాశ్రీపాద్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో ప్రచారం చేశారు. అనంతరం కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ భార్య భాగ్యమ్మ వారికి పసుపు బొట్టు అందించారు. కార్పొరేటర్ తల్లి ముద్దం లక్ష్మమ్మ అశీర్వాదం తీసుకున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కర్రె లావణ్య, అనురాధ, శశికళ, స్వరూప, ఉమ, రాజేశ్వరి, శాలిని, సంతోషి, ఈశ్వరమ్మ, రోజా, దేవి, కొండమ్మ, కమల, పద్మ, మేకల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ డివిజన్‌లో...

కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు సోవారం డివిజన్‌లోని 5వ ఫేజు, నార్త్ బ్లాక్, వెంచర్ 2, 4వ ఫేజులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.